క్లుప్తంగా

దోషులను శిక్షించాలి

కాశీబుగ్గ: విశాఖలో తహశీల్దార్ రమణయ్యను హత్య చేసి దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా వీఆర్‌ఓల సంఘం నాయకుడు కొర్ల శ్రావణ్ చౌదరి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తహశీల్దార్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

కుమార్‌నాయక్‌కు అవార్డు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన కళాకారుడు డాక్టర్ కుమార్‌నాయక్‌కు ఉత్తమ నటుడు అవార్డు దక్కింది. ఇటీవల వీర గున్నమ్మ చిత్రంలో చారిత్రక రాజగురువు పాత్రకు గాను ఈ అవార్డు వచ్చింది. ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జరగనున్న ఫిలిం ఫెస్టివల్‌లో అవార్డు అందుకుంటానని కుమార్‌నాయక్ శనివారం తెలిపారు.

మహిళ ఔదార్యం



రక్తదానం చేస్తున్న మల్లపురెడ్డి ఈశ్వరి

కాశీబుగ్గ: పలాసలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు మరో మహిళ రక్తదానం చేసి ఆదుకుంది. రెండు కిడ్నీలు పాడై ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జయలక్ష్మికి శనివారం రక్తం అత్యవసరమైంది. విషయం తెలుసుకున్న కాశీబుగ్గ న్యూకాలనీకి చెందిన మల్లపురెడ్డి ఈశ్వరి రక్తదానానికి ముందుకొచ్చింది. ఈ సందర్భంగా రక్తదాత ఫౌండర్ రవితేజ, బ్లడ్ మోటివేటర్ శిష్టు మనోజ్ ఆమెకు అభినందనలు తెలిపారు.

కవిటి తహసీల్దార్‌గా లక్ష్మీ బాధ్యతల స్వీకరణ



ఎం.లక్ష్మీ

కవిటి: మండల తహసీల్దార్‌గా ఎం.లక్ష్మీ శనివారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విశాఖపట్నం జిల్లా నుంచి ఈమె బదిలీపై వచ్చారు. రెవెన్యూ, ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

జగనన్న కాలనీ ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రారంభం



స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తున్న సిబ్బంది

నందిగాం: మండల కేంద్రమైన నందిగాం సచివాలయాల పరిధిలో జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేసే ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. ఇంటి స్థలాలకు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పించడంతో పంచాయతీ కార్యదర్శి జానకి, వీఆర్వో అరుణ్‌కుమార్ సమక్షంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసి పత్రాలు అందించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం పాల్గొన్నారు.

ఖోఖో క్రీడాకారులకు అభినందనలు



క్రీడాకారులకు షీల్డు అందిస్తున్న సర్పంచ్

ఇచ్ఛాపురం రూరల్: జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి పోటీల్లో డొంకూరు పురుషుల ఖోఖో జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సర్పంచ్ బి.కల్యాణ్ క్రీడాకారులకు రూ.పది వేల నగదు, షీల్డు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.సరోజిని, పీడీ వజీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం



కుమారవర్మను సన్మానిస్తున్న గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని పల్లిసారథి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ పోతనపల్లి కుమారవర్మ 22 ఏళ్లగా దేశానికి సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందారు. శనివారం రాత్రి స్వగ్రామానికి రావడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. పలాస రైల్వే స్టేషన్ నుంచి పల్లిసారథి వరకు ర్యాలీగా తరలివచ్చారు. కుమారవర్మ భారత సైన్యంలో జవాన్‌గా చేరి హవల్దార్ స్థాయికి ఎదిగారు.

జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


వజ్రపుకొత్తూరు: జీడి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి జీడి పిక్కలకు మద్దతు ధర కల్పించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ యాదవ్ కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అర్హులందరికీ పథకాలు

- జగనన్నకు ఓటేస్తే ఇంటికే పథకాలు
- చంద్రబాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు
- వైఎస్సార్ ఆసరా సంబరాల్లో తిలక్, దువ్వాడ, వెంకటరెడ్డి

టెక్కలి:

స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళల అప్పులను మాఫీ చేస్తామంటూ మోసం చేసి అప్పుల్లో ముంచిన మహిళా ద్రోహి చంద్రబాబు అని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం టెక్కలిలో 4వ విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ముందుగా స్థానిక వైఎస్సార్ జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి, అంబేడ్కర్ జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 1318 స్వయం సహాయక సంఘాల్లో 13,702 మంది సభ్యులకు రూ.9,74,13,905 ఆసరా చెక్కును అందజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాలు, వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సుజాత, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎస్.జయలక్ష్మి, కోశాధికారి ఎస్.నాగమణి, ప్రజాప్రతినిధులు పి.హేమలత, కె.పార్వతి, పి.లక్ష్మి, జేసీఎస్ ఎస్.మోహన్, చింతాడ గణపతి, పి.చంటి, కె.అజయ్, ఎస్.సాబతో, బి.తులసీరావు, పి.వైకుంఠరావు, వి.శ్రీధర్, టి.కిరణ్, ఎస్.శంకర్, వి.అశోక్, జె.తిరుమలరెడ్డి, ఎస్.సోమేష్, బి.రాజు, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు, సంతబొమ్మాళి జెడ్పీటీసీ పి.వసంత్‌రెడ్డి, నందిగాం ఎంపీపీ ఎస్.శ్రీరామ్మూర్తి, ఎం.అప్పారావు, టెక్కలి ఎంపీడీఓ కె.జయలక్ష్మి ఐకేపీ ఏపీ శ్రీరాములు, ఏపీఎం ఎం.నారాయణరావు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.



నమూనా చెక్కును అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి



ఆసరా సంబరాల సభకు హాజరైన జనం

జగనన్నకే మద్దతు



జగనన్నకు ఓటేస్తే ఇంటికే సంక్షేమ పథకాలు అందుతాయి. పొరపాటున చంద్రబాబును గెలిపిస్తే సంక్షేమ పథకాల కోసం జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది. మహిళలన్ని హీనంగా చూసిన చంద్రబాబుకు ఎట్టి పరిస్థితిల్లో అవకాశం ఇవ్వవద్దు. అందరం జగనన్నకే మద్దతు ఇద్దాం.

– పేరాడ తిలక్,
వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి

దశాబ్దాల కల నెరవేరింది..



టెక్కలి నియోజకవర్గ వాసుల దశాబ్దాల కల మూలపేట పోర్టు. గతంలో ఎంతోమంది పాలకులు పోర్టు పేరిట మోసం చేశారు. ఒక్క జగనన్న మాత్రమే ఇచ్చిన మాటకు కట్టుబడి పోర్టు నిర్మాణం చేపట్టి నియోజకవర్గ ప్రజల కల సాకారం చేశారు. ఇందుకు జగనన్నకు అంతా రుణపడి ఉన్నాం. పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపించుకోవాలి.

– దువ్వాడ శ్రీనివాస్,
ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి

విజయమే లక్ష్యం..



వైఎస్సార్‌సీపీ ఎంపీగా పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలి. గత ప్రభుత్వంలో పాలనా విధానం ప్రస్తుత ప్రభుత్వంలో పాలనా విధానం ఏ రకంగా ఉందో కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోంది. ఇటువంటి వైఎస్సార్‌సీపీ పాలనను చేజారిపోతే మళ్లీ టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీల దుర్మార్గాలకు బలైపోతాం.

– కాయల వెంకటరెడ్డి,
వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ పరిశీలకుడు.

వైఎస్సార్ సీపీలో జీడి కార్మికుల చేరిక



కండువా వేసి ఆహ్వానిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో శ్రీకాటమ్మతల్లి క్యాజూ అసోషియేషన్ సభ్యులు శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. పలాసలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నుంచి సుమారు 70 మంది సభ్యులు పార్టీలో చేరగా.. వీరికి మంత్రి కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పి.వెంకటసతీష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బోర కృష్ణారావు, ప్రభుత్వ విప్ శంకర్ పండా, స్పోక్స్‌పర్సన్ శిష్టు గోపి, ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ మల్లా రవికుమార్, వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, సనపల సింహాచలం, అగ్గున సూర్యారావు పాల్గొన్నారు.

నవరత్న పథకాలతో నవశకానికి నాంది



లబ్ధిదారులకు పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ

కవిటి: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి అర్హతే ప్రామాణికంగా అమలుచేసిన నవరత్న పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవశకానికి నాంది పలికారని వైఎస్సార్ సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కవిటి-3 సచివాలయం పరిధిలోని పెద్ద మెళియాపుట్టుగ, బల్ల యర్రగోవిందపుట్టుగ, పెద్ద ఎర్రగోవిందపుట్టుగ, చిన్న ఎర్రగోవిందపుట్టుగ, పాడియాపుట్టుగ, డొంకపుట్టుగ గ్రామాల్లో శనివారం 277వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ శంకర్ ప్రధాన్, పి.శేఖర్, దుద్ది ధర్మారావు, ఎన్ని అశోక్, రవి, మురళి, సీహెచ్ కృష్ణారావు, ఎర్రబెన్ను రఘునాథ్, దుర్యోధన, డొంక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలు, సంస్థలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

కాశీబుగ్గ: పలాస డివిజన్‌లో కార్మిక శాఖ పరిధిలో ఉన్న దుకాణాలు, సంస్థల యజమానులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సహాయ కార్మిక కమిషనర్ ఎల్లాజీరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీ-సేవా, సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, లేనిపక్షంలో అపరాధ రుసుం పడుతుందన్నారు. ఫిబ్రవరిలోపు రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే జరిమానా తప్పదని హెచ్చరించారు.

ఏప్రిల్ 21న సత్యనారాయణ స్వామి ఆలయ ప్రతిష్టాపన

సోంపేట: సోంపేట పట్టణంలో నిర్మించిన సత్యన్నారాయణ స్వామి ఆలయ ప్రతిష్టాపన ఏప్రిల్ 21న నిర్వహించాలని ఆయన కమిటీ ప్రతినిధులు నిర్ణయించారు. ఈ మేరకు శనివారం సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ పి.భైరిస్వామి, కార్యదర్శి జి.కామేశ్వరరావు, కోశాధికారి పి.వెంకటేశ్వరరావు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, సానా షణ్ముఖరావు, డాక్టర్ పి.రమేష్, నగిరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి



జాడుపూడిలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్

కంచిలి: గ్రామీణాభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. జాడుపూడి, కొల్లూరు గ్రామ సచివాలయాల పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌తో కలిసి ఎమ్మెల్సీ శనివారం ప్రారంభించారు. జాడుపూడిలో రూ.25లక్షలు ఉపాధి నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.17.50 లక్షలు ఉపాధి నిధులతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్, బసవపుట్టుగలో రూ.5లక్షలు జెడ్పీ నిధులతో సామాజిక భవనం, ప్రహరీల శంకుస్థాపన, కొల్లూరు సచివాలయం పరిధిలో రూ.8.5లక్షలు జెడ్పీ నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం -1, 2 భవనాల ప్రారంభోత్సవాలు చేపట్టారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు జామి జయ, పార్టీ నేతలు పలికల జయరాం, పైల లక్ష్మీనారాయణ, మద్దు వెంకటరావు, పిలక సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రప్రభుత్వం దృష్టికి బెంతొ ఒరియా సమస్యలు



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో బెంతొ ఒరియాల కుల ధ్రువీకరణ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. కవిటిలో బెంతొ ఒరియాలు చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి సమస్య తీసుకెళతానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పూడి లక్ష్మణరావు, పూడి నీలాచలం, దుద్ది ధర్మారావు, తడక జోగారావు, ఇప్పిలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం



బిడ్డకు జన్మనిచ్చిన దమయంతి

మందస: మండలంలోని తాళ్లగురంటి పంచాయతీలో గిరిజన గ్రామమైన పెద్దకోస్టా గ్రామానికి చెందిన గర్భిణి కె.దమయంతికి శనివారం పురిటి నొప్పులు వచ్చాయి. సమాచారం అందుకున్న పలాస 108 అంబులెన్స్ సిబ్బంది పి.సత్యం, ఎస్.వెంకటరావు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆస్పత్రికి తీసుకెళ్తుండగా బుడారిసింగి పంచాయతీలోని కళింగనగర్ వద్దకు వచ్చేసరికి పురిటినొప్పులు ఎక్కువ కావడంతో వాహనాన్ని పక్కకు నిలిపి ఆశావర్కర్ లలిత సాయంతో ప్రసవం చేయించారు. దమయంతి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీ, బిడ్డను హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. 108 సిబ్బందిని స్థానికులు అభినందించారు.

బడ్జెట్ ప్రతుల దహనం



ప్రతులను దహనం చేస్తున్న వామపక్ష నాయకులు

కాశీబుగ్గ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు లాభం తప్ప రైతులకు, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు ఒరిగేదేమీ లేదని వామపక్ష నాయకులు అన్నారు. కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద శనివారం బడ్జెట్ ప్రతులకు దహనం చేశారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు చాపర వేణుగోపాలరావు, కోనారి మోహనరావు, మద్దిల రామారావు, గొరకల బాలకృష్ణ, బొడ్డు వాసుదేవ్, సీహెచ్ రవి, జి.వాసు, బొడ్డు విజయ, పిన్నింటి నాగేశ్వర రెడ్డి, కోనారి ఈశ్వరమ్మ, పోతనపల్లి బాలరాజు, రాపాక మాధవరావు, బర్ల గోపి పాల్గొన్నారు.

బీటీఏ పలాస కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గం

పలాస : బహుజన టీచర్స్ అసోసియేషన్ పలాస మండల శాఖ గౌరవ అధ్యక్షునిగా బంగారి షణ్ముఖరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పలాస ఎస్సీ, ఎస్టీ, రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ భవనంలో జరిగిన మండల శాఖ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుంగాన జోగారావు, ప్రధాన కార్యదర్శిగా కురమాన కేశవరావు, కోశాధికారిగా బోనెల ఇంద్రతనయలను ఎన్నుకున్నారు. జిల్లా బి.టి.ఎ.అధ్యక్షుడు పి.రామారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.ప్రదీప్‌కుమార్, జిల్లా కోశాధికారి బోకర దుర్యోధనరావు, పలాస ఎస్‌జీటీ అధ్యక్షుడు బోనెల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వైశ్య కుటుంబాల చేరిక



దువ్వాడ సమక్షంలో పార్టీలో చేరుతున్న వైశ్య కుటుంబాలు

టెక్కలి: పట్టణానికి చెందిన 52 వైశ్య కుటుంబాలు శనివారం ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు కింతలి తిరుమలకుమార్, కె.చిట్టిబాబు, వి.అశోక్ నేతృత్వంలో వీరంతా పార్టీలో చేరారు. వీరందరికీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వర్తక, వైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ దువ్వాడ శ్రీనివాస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు పూర్తి స్థాయిలో పనిచేస్తామని చెప్పారు. అనంతరం దువ్వాడ మాట్లాడుతూ వర్తక, వ్యాపార సంఘాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భరోసానిచ్చారు.

ఓటమి భయంతోనే తిలక్‌పై వ్యాఖ్యలు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కోటబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ ఇన్‌చార్జి తిలక్‌పై అర్థం లేని వ్యాఖ్యలు చేశారని వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, మండల విప్ బొడ్డు అప్పన్న, సర్పంచ్‌లు సుంకరి జనార్దన, ఎస్.వి.రమణ, గెడ్డవలస నాగభూషణరావు, పూజారి లక్ష్మణరావు, ఏఎంసీ డైరెక్టర్ మెట్ట శాంతారావు మండిపడ్డారు. ఇటీవల టెక్కలి పర్యటనలో అచ్చెన్న చేసిన వ్యంగ్య వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం కోటబొమ్మాళి పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లు ప్రజాక్షేత్రంలో కనిపించని అచ్చెన్న ఎన్నికల ముందు ప్రజలను మోసం చేసేందుకు ఇప్పుడు హడావిడిగా తిరుగుతున్నారని దుయ్యబట్టారు. రెండుసార్లు ఎంపీగా గెలిచి, ఇంగ్లీషు, హిందీ భాషలు మాట్లాడగల ఎంపీ రామ్మోహన్‌నాయుడు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని వారు ప్రశ్నించారు. తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఇప్పటికైనా అచ్చెన్న తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డీఎస్సీలో ఒడియా పోస్టులు భర్తీ చేయాలి



మంత్రి అప్పలరాజుకు వినతిపత్రం అందిస్తున్న ఒడియా ఉపాధ్యాయులు

కాశీబుగ్గ: రాబోయే డీఎస్సీలో ఖాళీగా ఉన్న ఒడియా ఉపాధ్యాయ పోస్టులు సైతం భర్తీ చేయాలని ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘ కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం మంత్రి సీదిరి అప్పలరాజుకు వినతిపత్రం అందించారు. మందస, కంచిలి, సోంపేట, పలాస మండలాల్లోని ఒడియా పాఠశాలల్లో 39 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మరో పది మంది ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్నారని, వీటిని ప్రస్తుత డీఎస్సీలో భర్తీ చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సత్యనారాయణ పాడి, ఒడియా డీఐ దుర్గాప్రసాద్ చౌదరి, ఏపీ ఒడియా టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బృందావన్ దొళాయి, మందస వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అగ్గున సూర్యారావు, బుడారిసింగి సర్పంచ్ సురేష్ పాణిగ్రహి, గోవింద బెహరా, రామహరి పాడి, మోహనరావు, అనితా, భగీరథ, హరీష్, పాండవ, భువనానంద, దుర్యోధన, విజయ్ ప్రధాన్, రఘునాథ్ గౌడ పాల్గొన్నారు.

దువ్వాడను కలిసిన రైస్‌మిల్లర్లు



దువ్వాడ శ్రీనివాస్‌కు మద్దతు తెలియజేస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

టెక్కలి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం తామంతా మీ వెంటే ఉంటామని టెక్కలి మండల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు శనివారం టెక్కలిలో వర్తక సంఘం అధ్యక్షుడు వారణాసి గోవిందరాజు నేతృత్వంలో ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో టెక్కలిలో వైఎస్సార్‌సీపీ విజయం కోసం పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జామి రమణయ్య, బెలుసొంటి నర్సింమూర్తి, డోకి మల్లేశ్వరరావు, శాసనపురి కుమారస్వామి, జామి వెంకటేశ్వరరావు, డోకి వేణు, జామి వెంకటరావు, జోగి రవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు తంగుడు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 9న జాతీయ లోక్‌అదాలత్



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి: మార్చి 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషి చేయాలని కోటబొమ్మాళి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. శనివారం కోర్టు హాలులో పోలీసు అధికారులు, న్యాయవాదులు, బ్యాంకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. సివిల్, క్రిమినల్, మనోవర్తి కేసుల్లో రాజీపడేందుకు వచ్చేవారి వివరాలను కోర్టుకు సమర్పించాలని, వారికి ప్రీ లోక్ అదాలత్ నిర్వహించి రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీపీ డి.హరిప్రియ, ఏజీపీ ఎస్.తిరుపతి, ఎస్‌బీఐ మేనేజర్లు కె.మధుసూదన్‌రావు, లక్ష్మీనారాయణ, న్యాయవాదులు వాన నేతాజీరావు, కె.అచ్చెన్నాయుడు, పల్లి వాసుదేవరావు పాల్గొన్నారు.

టెక్కలి: టెక్కలి కోర్టు సముదాయంలో మార్చి 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజీ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.